# Priyatama Nanu Palakarinchu Song Lyrics

Priyathama nanu palakarinchu pranayamaa
Athithilaa nanu cherukunna hrudhayamaa

Brathukuloni bandhamaa
Palukaleni bhaavamaa
Maruvaleni snehamaa
Maraliraani nesthamaa

Priyatama... Priyathama... Priyatamaa
Priyathamaa nanu palakarinchu pranayamaa
Athithilaa nanu cherukunna hrudhayamaa

Edhuta unna swargamaa
Chedhiriponi swapnamaa
Kanulaloni kaavyamaa
Kougilintha praanamaa

Priyatama... Priyathama... Priyatamaa
Priyathamaa nanu palakarinchu pranayamaa

Ningi veenakemo nela paatalochhe
Telugu jilugu anni thelisi
Bharatlyrics.com
Paarijaathapuvvu pachhi mallemogga
Valape thelipe naalo virisi

Machhalenno unna chandhamaama
Kannaa narude, varudai naalo merise
Thaaralamma kanna cheerakattukunna
Paduchudhanamu naalo murise

Mabbulani veedipoyi
Kalise nayanam, telise hrudhayam
Thaalanni dhaatagaane
Thagile gaganam, ragile viraham

Raayaleni baashalo... Enni premalekhalo
Raayilaanti gonthulo... Enni moogabapaatalo
Aduge padaka... Gaduve gadichi piliche

Priyatamaa nanu palakarinchu pranayamaa
Athithilaa nanu cherukunna hrudhayamaa

Praanavaayuvedho venuvoodhi poye
Shruthilo jathilo ninne kalipi
Devagaanamantha enki paatalaaye
Manasu mamatha annee kalisi

Vennelalle vachhi vedhamanthramaaye
Bahushaa manasaa vaachaa valachi
Menakalle vachhi jaanakalle maare
Kulamu gunamu annee kudhiri

Neevuleni nelameedha
Brathuke pralayam manase maranam

Vaanavillu gundelo... Neetikenni rangulo
Amruthaala vindhulo... Endhukinni haddhulo
Jagame anuvai... Yugame kshanamai migile

Priyatama nanu palakarinchu pranayamaa
Athithilaa nanu cherukunna hrudhayamaa

Brathukuloni bandhamaa
Palukaleni bhaavamaa
Kanulaloni kaavyamaa
Kougilintha praanamaa

Priyatama... Priyathama... Priyatamaa
Priyatama nanu palakarinchu pranayamaa
Athithilaa nanu cherukunna hrudhayamaa.

*More Lyrics from [Jagadeka Veerudu Athiloka Sundhari]()*

## ప్రియతమా నను పలకరించు Lyrics in Telugu

ప్రియతమా నను పలకరించు ప్రణయమా
అతిథిలా నను చేరుకున్న హృదయమా

బ్రతుకులోని బంధమా
పలుకలేని భావమా

మరువలేని స్నేహమా
మరలిరాని నేస్తమా

ప్రియతమా... ప్రియతమా ప్రియతమా
ప్రియతమా నను పలకరించు ప్రణయమా
అతిథిలా నను చేరుకున్న హృదయమా

ఎదుట ఉన్న స్వర్గమా
చెదిరిపోని స్వప్నమా
కనులలోని కావ్యమా
కౌగిలింత ప్రాణమా

ప్రియతమా... ప్రియతమా... ప్రియతమా
ప్రియతమా నను పలకరించు ప్రణయమా

నింగి వీణకేమో నేల పాటలొచ్చె
తెలుగు జిలుగు అన్నీ తెలిసి
పారిజాతపువ్వు పచ్చి మల్లె మొగ్గ
వలపె తెలిపే నాలో విరిసి

మచ్చలెన్నో ఉన్న చందమా
మకన్నా నరుడే, వరుడై నాలో మెరిసే
తారలమ్మ కన్న చీరకట్టుకున్న
పడుచుతనము నాలో మురిసే

మబ్బులనీ వీడిపోయి
కలిసే నయనం, తెలిసే హృదయం
తారలన్ని దాటగానే
తగిలే గగనం, రగిలే విరహం

రాయలేని భాషలో... ఎన్ని ప్రేమలేఖలో
రాయిలాంటి గొంతులో... ఎన్ని మూగపాటలో
అడుగే పడక... గడువే గడిచి పిలిచే

ప్రియతమా నను పలకరించు ప్రణయమా
అతిథిలా నను చేరుకున్న హృదయమా

ప్రాణవాయువేదో వేణువూదిపోయే
శృతిలో జతిలో నిన్నే కలిపి
దేవగానమంత ఎంకి పాటలాయే
మనసు మమత అన్నీ కలిసి

వెన్నెలల్లె వచ్చి వేదమంత్రమాయే
బహుశా మనసా వాచా వలచి
మేనకల్లే వచ్చి జానకల్లే మారె
కులము గుణము అన్నీ కుదిరి

నీవులేని నేలమీద
బ్రతుకే ప్రళయం, మనసే మరణం

వానవిల్లు గుండెలో... నీటికెన్ని రంగులో
అమృతాల విందులో... ఎందుకిన్ని హద్దులో
జగమే అణువై... యుగమే క్షణమై మిగిలే

ప్రియతమా నను పలకరించు ప్రణయమా
అతిథిలా నను చేరుకున్న హృదయమా

బ్రతుకులోని బంధమా
పలుకలేని భావమా
కనులలోని కావ్యమా
కౌగిలింత ప్రాణమా

ప్రియతమా... ప్రియతమా... ప్రియతమా
ప్రియతమా నను పలకరించు ప్రణయమా
Bharatlyrics.com
అతిథిలా నను చేరుకున్న హృదయమా.

*More Lyrics from [Jagadeka Veerudu Athiloka Sundhari]()*

BHARAT lyrics